క్లుప్తంగా

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్నపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో పలు మండలాల్లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం రఘునాథపల్లిలో ఎమ్మెల్యే రాజ్యయ్య, ఘన్‌పూర్‌లో స్వేరోస్ ఇంటర్నేషనల్ యాదాద్రి జోన్ మాజీ అధ్యక్షుడు ఇస్రం శ్రీనివాస్ దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు.

పదవులకు రాజీనామా చేసి ఇతర పార్టీలో చేరాలి

తరిగొప్పుల: కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డికి దమ్ముంటే డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేసి ఇతర పార్టీలలో చేరాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనను బీఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్య జుంలాల్ నాయక్, ప్యాక్స్ డైరెక్టర్లు అర్జుల సుధాకర్‌రెడ్డి, పాండ్యాల రమేష్ పాల్గొన్నారు.

అవగాహన

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తిలోని బీసీ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేలుకో, ఏలుకో, ఓటు విలువ తెలుసుకో అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాదిక్‌అలీ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ రోషిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

బచ్చన్నపేట: అర్హులందరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. ఆదివారం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఎస్‌ఎస్‌సీ, మెమో, ఫొటో, రేషన్ కార్డు జిరాక్స్‌లను తీసుకెళ్లి అందుబాటులో ఉన్న బీఎల్‌ఓలకు అందించాలని తెలిపారు. లేని పక్షంలో ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటరు నమోదుకు ఈ నెల 19 చివరి తేదీ అని చెప్పారు.

విశ్వకర్మ జయంతి

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు మండలంలోని సాల్వాపూర్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మల కుల దేవత ఫొటోకు పూలమాల వేసి వారి మహిమలను కొనియాడారు. గౌరవ అధ్యక్షుడు ఉప్పలోజు బ్రహ్మాచారి, నాయకులు కోడూరి మహాత్మాచారి, వెంకటాచారి పాల్గొన్నారు.

చిల్పూరు: వెంకటేశ్వరపల్లెలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని భగవాన్ పూజా కార్యక్రమం అర్చకుడు వినోద్‌చారి వేదమంత్రాల నడుమ నిర్వహించగా సంఘం మండల అధ్యక్షుడు సంగోజు రవీంద్రచారి సంఘం జెండాను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు రామోజు వీరనారాయణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోమ నర్సింహచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగాభవాని, శ్రీలక్ష్మి, బ్రహ్మం పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో పోతులూరి వీరబ్రహేంద్రస్వామి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ భగవాన్ జయంతిని నిర్వహించారు. మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో యజ్ఞమహోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గంగు రఘుశర్మ, విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూసమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

చిల్పూరు: భూసమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప దాడులు, ప్రతిదాడులు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపంలోని సర్వే నంబరు 78, 79లో గుంపుల హేమలతసంపత్ రెడ్డి కుటుంబానికి, గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి మధ్య నెలకొన్న భూ సమస్యపై ఆదివారం వివాదం జరుగుతుండగా ఎస్సై అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇరుపక్షాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భూరికార్డుల ఆధారంగా సమస్యను పరిష్కరించుకునేందుకు చొరువ చూపాలే తప్ప గొడవలు పడితే కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. ప్రవీన్ గౌడ్, రాజమోహన్, లక్ష్మీనారాయణ, మొగిళి, రాజు, సురేందర్, రమేష్ పాల్గొన్నారు.

నిబద్ధతతో పని చేస్తే తగిన గుర్తింపు

లింగాలఘణపురం: నిబద్ధతతో పని చేసినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని దక్షిణ భారత హిందీ ప్రచార సభా తెలంగాణ, ఆంధ్రా కార్యనిర్వాహక సభ్యుడు ఎనగందుల వజ్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నెల్లుట్లలో ఉపాధ్యాయ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన గ్రామానికి చెందిన ముగ్గురిని ఘనంగా సన్మానించారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య, కమిషనర్ రజిత, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


స్టేషన్‌ఘన్‌పూర్: క్యాంపు కార్యాలయంపై జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య


జనగామ: జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున


జనగామ రూరల్: జిల్లా గ్రంథాయలంలో జెండా ఆవిష్కరణలో సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి


జఫర్‌గఢ్‌లో జాతీయ జెండాను అవిష్కరిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు


కొడకండ్లలో..

ఊరూరా జెండా ఆవిష్కరణ

నర్మెట/రఘునాథపల్లి/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. నైజాం పాలననుంచి తెలంగాణ విముక్తి పొంది 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి, బీజేపీ, దాని అనుబంధసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ తదితరులు


నర్మెట చౌరస్తాలో జెండాకు వందనం చేస్తున్న అమృతోత్సవ సమితి సభ్యులు


లింగాలఘణపురంలో..

‘లయన్స్’ సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

పాలకుర్తి : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఆ క్లబ్ జిల్లా గవర్నర్ ఎస్.వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి మంత్రి దయాకర్‌రావు హాజరై సభ్యత్వం తీసుకుని మాట్లాడారు. దశాబ్దాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. లయన్స్ క్లబ్ స్ఫూర్తితోనే ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదల విద్య, ఉపాధి, ఇతరత్రా కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. పాలకుర్తిని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వరంగల్‌లో 320ఎఫ్ లయన్స్ భవనం తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నట్టు వివరించారు. సమావేశంలో క్లబ్ మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్‌రావు, గ్లోబల్ టీం నాయకులు ఆవుల గోపాలరావు, గోలి అమరేందర్‌రెడ్డి, జిల్లా పూర్వ గవర్నర్లు లయన్ కన్న పరశురాములు, ముచ్చా రాజిరెడ్డి, టి.లక్ష్మీనర్సింహారావు, లయన్ ఎర్రబెల్లి రాఘవరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

మట్టిగణపతుల పంపిణీ


జనగామ: మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న శరత్‌రెడ్డి

జనగామ/బచ్చన్నపేట: పర్యావరణ పరిరక్షణ సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొల్లా శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూం ఆవరణలో, బచ్చన్నపేట మండలం బండనాగారంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుతూ మట్టి విగ్రహాలను భక్తితో పూజించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చండి భరత్, బొల్లం కళ్యాణ్, సర్పంచ్ శివరాత్రి కవితరాజనర్సు, నాయకులు కొల్ల వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, రాపెల్లి జనార్దన్, చక్రపాణి, రామిని మురలయ్య, శ్రీనివాస్, రమేష్, ఉన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

జఫర్‌గఢ్: మట్టి గణపతి విగ్రహాలను పూజిస్తే పర్యావరణానికి మేలు చేకూరుతుందని మండల నోడల్ అధికారి ఎండి పర్వేజ్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను పర్వేజ్ ఆదివారం పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వెంకటపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విమోచనోద్యమ వీరుల జీవితం చిరస్మరణీయం


దేవరుప్పుల: కడవెండిలో నల్లా నర్సింహులు స్మారక స్తూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరుప్పుల: తెలంగాణ విమోచన ఉద్యమంలో భాగంగా దేశ్‌ముఖ్‌ల ఆగడాలను అంతమొందించే క్రమంలో రైతాంగ సాయుధ గెరిల్లా పంథాలో వీరోచిత పోరాటం చేసిన సింహస్వప్నం నల్లా నర్సింహులు, కాసం కృష్ణమూర్తి జీవితం చిరస్మరణీయమని సీపీఎం జిల్లా నాయకుడు సింగారపు రమేష్, సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సింహులు, కృష్ణమూర్తి స్తూపాలకు ఘననివాళులర్పించారు. ఈ సందర్భం ఈ కార్యక్రమంలో వామక్ష పార్టీల నాయకులు పయ్యావుల భిక్షపతి, పెద్ద యాదగిరి గౌడ్, బెజగం ఎల్లయ్య, కిష్టయ్య, మేడబోయిన సోమయ్య, సురేష్ , సుధాకర్, రవి, యాకయ్య ,కుమార్, నీల రమేష్, షాబుద్దీన్, ఉప్పలయ్య, నర్సింహులు, అహమ్మద్, అంజయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


జనగామ: డీసీసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో కాంగ్రెస్ నాయకులు


జనగామ: తుక్కుగూడ విజయభేరి సభకు వెళ్తున్న పొన్నాల వర్గీయులు

జనగామ/కొడకండ్ల/జఫర్‌గఢ్/బచ్చన్నపేట/చిల్పూరు/నర్మెట/రఘునాథపల్లి/పాలకుర్తిటౌన్: హైదరాబాద్ తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరి సభకు జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహనాలకు జెండా ఊపి నాయకులు ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని సీనియర్ నాయకుడు సర్వల నర్సింగరావు జెండా ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి..


పాలకుర్తి నుంచి..

మోదీ జన్మదిన వేడుకలు



బచ్చన్నపేట/నర్మెట: దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం బచ్చన్నపేట, నర్మెట మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, మండలాల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, ధరావత్ రాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులపై మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల సంఘం నాయకుడు బాకీ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో చేపట్టిన దీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జ్ఞానానందం, వెంకన్న, సమ్మయ్య, సుమలత, శ్రీనివాస్, నరేష్, రాధిక, శివకుమార్ పాల్గొన్నారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అన్నారు. ఆదివారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిల్పూరు: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ వారికి ప్రజల సహకరించాలని సర్పంచ్ అరూరి ప్రణితప్రదీప్ అన్నారు. మండలంలోని వంగాలపల్లిలో కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవా, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యాదర్శి స్నేహ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు గైరాజు, రవిచంద్ర ఉన్నారు.

వీరనారి ఐలమ్మ పాట ఆవిష్కరణ

పాలకుర్తి టౌన్: భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని చాకలి ఐలమ్మ సంఘం వ్యవస్థాపకుడు నాగిళ్ల శంకర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహం వద్ద నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో ఐలమ్మపై రూపొందించిన గీతాన్ని ఆవిష్కరించారు. ‘విప్లవాల అస్తి వమ్మ చాకలి ఐలమ్మ’ అనే గీతాన్ని ఐలమ్మ మునిమనువరాలు చిట్యాల ఆశ్రిత చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ కొలకులపల్లి రాధిక, కో ఆర్డినేటర్ లక్ష్మణ్, సందీప్, ఐలమ్మ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



కడియంను కలిసిన యాదవ సంఘం నాయకులు

లింగాలఘణపురం: క్లైంకు చెందిన యాదవ సంఘం నాయకులు ఆదివారం ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసురెడ్డి, విజయ్‌భాస్కర్, సిద్దులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఎస్పీ ఆధ్వర్యంలో విముక్తి ప్రతిజ్ఞ దివస్

జఫర్‌గఢ్: సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకోని బీఎస్పీ ఆధ్వర్యంలో జఫర్‌గఢ్, ఓబులాపూర్‌లో తెలంగాణ విముక్తి ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఎస్పీ జెండాలను పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటస్వామి అవిష్కరించారు.


చెక్కు అందజేత

తరిగొప్పుల: అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి అన్నారు. అబ్దుల్‌నాగారంకి చెందిన ఇట్టబోయిన రజని మంజూరైన రూ.28వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆయన ఆదివారం అందజేశారు.

నల్లబెల్లం పటిక స్వాధీనం

కొడకండ్ల: గుడుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లం, పటికను ఆటోలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తిర్మలగిరి నుంచి కొడకండ్లలోని దుకాణానికి బజాజ్ ఆటోలో 12 క్వింటాళ్ల నల్లబెల్లం, ఒక క్వింటా పటికను తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



రఘునాథపల్లి: నిడిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం నాటి గురువులను సన్మానించారు.

ఆర్థికసాయం

జఫర్‌గఢ్: వడ్డెగూడానికి చెందిన మంచాల సాంబరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2001–02 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి రూ. 50 వేల ఆర్థికసాయంతో పాటు బియ్యం, ఇతర సరుకులను ఆదివారం అందజేశారు. పూర్వ విద్యార్థులు సముద్రాల సోమనర్సయ్య, రాజు, అరుణ్, అనిల్, జితేంద్రప్రసాద్, బి అనిల్, సురేందర్, రామతార, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

ప్రచారం

చిల్పూరు: కృష్ణాజీగూడెంలో శ్రీ మల్లికార్జున ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సొసైటీ ఎన్నికల్లో డీసీసీ అధికారులు ఏకగ్రీవం కోసం ఏర్పాట్లు చేయగా సంఘంలో రాజకీయాలు తలెత్తడంతో రెండు ప్యానళ్లుగా విడిపోయారు. దీంతో రేపు (19న) ఓటింగ్ నిర్వహిస్తామని అధికారి వేముల వేణుగోపాల్ తెలిపారు. గ్రామంలో యాదవ సంఘంలో 272 మంది ఓటర్లు ఉన్నారు. శనివారం సాయంత్రం రెండు ప్యానెల్లు వారికి నమూనా ఓటరు బ్యాలెట్లు అందివ్వడంతో గ్రామంలో సాదం రఘుకుమార్, ఉడుత రవీందర్ గెలుపు కోసం ఎవరికి వారు ప్రచార హోరు చేపట్టారు.


ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్‌ను అడ్డుకోవద్దు

జఫర్‌గఢ్: వ్యక్తిగత ప్రయోజనాలతో ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను అడ్డుకోవద్దని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో అదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గత ఎనిమిదేళ్లుగా పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీరని నష్టం జరిగిందన్నారు. వ్యక్తిగత స్వార్థంతో బదిలీలు, పదోన్నతులకు అటంకాలు కల్పించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

చిల్పూరు: ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును అంబులెన్స్ ఢీకొట్టడంతో ఒకరికి, రహదారిపై మొక్కలకు నీరుపడుతున్న వాటర్ ట్యాంకర్‌ను పాలవ్యాన్ ఢీకొనడంతో డ్రైవర్లకు గాయాలయ్యాయి. ఈ ఘటనలు వంగాలపల్లి బస్‌స్టేజీ సమీపంలో, చిన్నపెండ్యాల గ్రామ సమీపంలో ఆదివారం చోటుచేసుకున్నాయి. వంగాలపల్లి బస్ స్టేజీ సమీపంలోని జాతీయ రహదారిపై ఉదయం ప్రయాణికుల కోసం స్టేజీ వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును అంబులెన్స్ వెనకనుంచి వచ్చి ఢీట్టింది. ఈ ఘటనలో అంబులెన్స్ డ్రైవర్ ముస్తఫాకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే చిన్నపెండ్యాల సమీపంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద జాతీయ రహదారిపై మొక్కలకు నీరు పడుతున్న వాటర్ ట్యాంకర్‌ను వెనుకనుంచి పాలవ్యాన్ ఢీకొనడంతో డ్రైవర్లు సుధాకర్, మహావీర్‌సింగ్‌లకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు.

పరామర్శ



తరిగొప్పుల: మండల కేంద్రానికి చెందిన ఎర్రవెల్లి రామ్ శర్వాణి(22) (అమ్ములు)గుండెపోటుతో శనివారం మృతిచెందింది. కాగా, ఆదివారం రామ్ శర్వాణి పార్థీవదేహాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సందర్శించి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూ.20వేల ఆర్థిక సాయం అందజేసి బాధిత కుటుంబసభ్యులకు భవిష్యత్‌లో అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా సర్పంచ్ దామెర ప్రభుదాస్ రూ.10వేలు, గద్దల నర్సింగారావు రూ.5వేలు, ఎంపీటీసీ అర్జుల మధుసూధన్‌రెడ్డి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. అంకం శ్రీనివాస్, వెంకటేష్, బూస యాదగిరి ఉన్నారు.